



# ఆరాధన కోసం ఒక గృహం

**ఆలిస్ –ఫిజి**

నా పేరు ఆలిస్, నేను సోలమన్ దీవుల నుండి వచ్చాను. నేను చాలా సంవత్సరాలు హైస్కూల్ టీచర్‌గా గడిపాను, కానీ నేడు నేను ఫ్రీలాన్స్ విద్యావేత్తగా మరియు పరిశోధకురాలిగా పనిచేస్తున్నాను. యువత కొరకు కార్యక్రమాలను ప్రణాళిక (ప్లాన్) చేయడం మరియు నా సమాజములోని ప్రజలను చేరుకోవడం నాకు చాలా ఇష్టం. మరియు నేను చేసే ప్రతి పనిలోనూ, నా విశ్వాసాన్ని రూపొందించడంలో సహాయపడిన ఒక స్థలం – పసిఫిక్ టెరిటరీ ఇవాంజలికల్ సెంటర్ లేదా PTEC పట్ల నాకు ప్రగాఢమైన కృతజ్ఞత ఉన్నది. .

PTEC కేవలం ఒక భవనం మాత్రమేకాదు అంత కంటే ఎక్కువ. ఫిజిలోని 'సువా'లో చదువుకునే పసిఫిక్ నుండి వచ్చిన యువకులకు ఇది ఒక ఆధ్యాత్మిక గృహము. మరియు దాని కథ ఒక కలతో ప్రారంభమైంది.

2000సంవత్సరాలు ప్రారంభంలో, మా విద్యార్థి ఆరాధన బృందాలు ప్రతి వారాంతంలో సమావేశాల కోసం ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారుతుంటారు. మేము విశ్వవిద్యాలయ ఉపన్యాస గదులు లేదా కమ్యూనిటీ హాళ్లను ఉపయోగించాము. మేము టాక్సీలలో పెద్ద పెద్ద సంగీత వాయిద్యాలు మరియు సౌండ్ సిస్టమ్‌లను తీసుకెళ్లాము. కొన్నిసార్లు, డ్రైవర్లు లోడ్ ఎక్కువని అందు కోసం అదనంగా వసూలు చేసేవారు. ఇతర సమయాల్లో, వర్షాలు వచ్చినప్పుడు, మేము పూల కుండీలు, కమ్యూనియన్ పాత్రలు మరియు టేబుల్ కవర్లను గొడుగుల కింద లేదా ప్లాస్టిక్ షీట్ల కింద సంగీత వాయిద్యాలు మరియు సౌండ్ సిస్టమ్‌లను ఉంచి వర్షాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నాము.

మా సభ్యులలో ఒకరు ఒకసారి చిరునవ్వుతో "ప్రతి సబ్బాతు ఒక సాహసం" అని అన్నారు. మేము అక్కడికి వెళ్ళేటంతవరకు "గది బుక్ అవుతుందో లేదో లేదా అక్కడికి వెళ్ళేటప్పుడు వర్షానికి మేము తడిసిపోతామో లేదో మాకు తెలిసేదికాదు."

స్థలం లేకపోవడం, పరిమిత బుకింగ్ గంటలు మరియు వాతావరణం అనుకూలంగా లేకపోవడం వంటి అనేక సవాళ్లను మేము ఎదుర్కొన్నాము, ఇవి తరచుగా మా కార్యక్రమాలకు అంతరాయం కలిగించాయి. కానీ శారీరక ఒత్తిడి కంటే, మేము

మా స్వంతం అని పిలవబడే స్థలం కోసం – యువ్వనస్తులైన ఎడ్వెంటిస్ట్ విద్యార్థులు స్వేచ్ఛగా సమావేశమై, ఆధ్యాత్మికంగా ఎదుగుటకు మరియు దేవునిని ఆరాధించగల సురక్షితమైన, స్థలం కోసం మేము కోరుకున్నాము.

చర్చి నాయకులు మాకున్న ఈ అవసరతలను గ్రహించి పరిష్కారం కోసం ప్రార్థించారు. సువాలోని విశ్వవిద్యాలయాల దగ్గర ఒక కేంద్రాన్ని నిర్మించుటకు, విద్యార్థులను క్రీస్తు రాయబారులుగా తీర్చిదిద్ది, శక్తివంతం చేసి, ప్రోత్సహించే ప్రదేశం విషయంలో వారికి స్పష్టమైన ఆలోచన ఉన్నది. .

అయితే ఇది అంత సులభం కాదు, కానీ చాలా మంది ఈ అవసరతల కొరకు తమ చేతులు మరియు హృదయాలను చూచి దీనిని సాధ్యం చేశారు. నాకు ఇప్పటికీ వారి పేర్లు గుర్తున్నాయి: మిస్టర్ జో తలేమైటోగా, పాస్టర్ మరియు మిసెస్ కౌఫోనోంగా, మిస్టర్ అండ్ మిసెస్ వాకమోసియా, మిస్టర్ అండ్ మిసెస్ సెనిబులు, మిస్టర్ అండ్ మిసెస్ బారీ ఇలైసా, మిస్టర్ అండ్ మిసెస్ సెమి డుయాబే, మిస్టర్ క్లేటన్ కుమా, జోన్ కొరోయిసోవా, మిస్టర్ జాన్ ఓర్టన్ మరియు మిస్టర్ భూపెన్. నాయకత్వం వహించడం, ప్రోత్సాహం లేదా విశ్వాసపాత్రమైన విరాళాల ద్వారా ప్రతి ఒక్కరూ తమ తమ వంతు పాత్రను పోషించారు.

అప్పుడు ఈ విషయంలో ఒక పురోగతి వచ్చింది – 2006 మూడవ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలు వినియోగించుటకు సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి నాయకులు మా ప్రాజెక్ట్‌ను ఎంపిక చేశారు. మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సభ్యులు ధారాళంగా కానుకలు సమర్పించారు. ఆ సమర్పణ మా భవిష్యత్తుకు పునాది వేసింది. 'సువా'లోని' 7 గ్రాన్ థమ్ ' రోడ్ లోని భూమిని పదమూడవ సబ్బాతు నిధులతో దక్కించుకున్నారు. కాలక్రమేణా, ఆ నిర్మాణం విస్తరించి – ఆరాధన మరియు పరిచర్యకు కొత్త నిలయం ఏర్పడింది. .

నేడు, PTEC విశ్వాసం గలిగిన ఒక శక్తివంతమైన సమాజంగా నిలుస్తోంది. సంగీతం ద్వారా ఆనందం మరియు అర్థాన్ని తెచ్చే మా సమకాలీన గాయక పరిచర్యకు మేము ప్రసిద్ధి చెందాము. IMPACT ఔట్రీచ్ బృందం క్రమం తప్పకుండా స్థానిక సమాజాలను సందర్శించి సేవ చేయడానికి మరియు దేవుని వాక్యమును పంచుకోవడానికి సందర్శిస్తుంది. ఎడ్వెంటిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ASA) విద్యార్థులు విశ్వాసంలో నాయకత్వం వహించడానికి మరియు ఎదగడానికి ఒక స్థలాన్ని కల్పిస్తుంది . కానీ

కార్యక్రమాల కంటే, ప్రజలు PTECని ఎలా రూపొందిస్తారో ఇక్కడే కనుగొన్నారు. మరికొందరు జీవితకాల స్నేహాలను ఏర్పరచుకున్నారు. సోలమన్ దీవులకు చెందిన సాండ్రా దౌసాబియా వంటి కొందరు, PTEC వారి జీవితాలను మార్చిందని అంటున్నారు."నా ఆధ్యాత్మిక జీవితం యొక్క పరాకాష్ఠ PTEC చర్చిలో PTEC కుటుంబంతో జరిగింది" అని సాండ్రా తన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇది ఎల్లప్పుడూ PTEC అవుతుంది. దేవుడు నమ్మకమైనవాడు మరియు మంచివాడు."

PTECలో, విద్యార్థులకు వారి ఆధ్యాత్మిక ప్రయాణంలో మద్దతు లభిస్తుంది. వారు నాయకత్వం వహించడం, సేవ చేయడం మరియు వారి విశ్వాసాన్ని నమ్మకంగా పంచుకోవడం నేర్చుకుంటారు. వారికి చర్చి సభ్యులుగా మాత్రమే కాకుండా భవిష్యత్ నాయకులుగా కూడా రూపొందించే పాత్రలు మరియు బాధ్యతలు ఇవ్వబడతాయిమాకు, ఈ భవనం కాంక్రీటు మరియు కలప కంటే ఎక్కువ. ఇది విశ్వాసం, దాతృత్వం మరియు ఐక్యతకు సజీవ సాక్ష్యం. ఈ మిషన్లో మనం ఒంటరిగా లేమని గుర్తుచేస్తుంది.

నేను ప్రపంచ చర్చికి కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. మీబు ఇచ్చిన సమర్పణల ద్వారా యువత యొక్క ఉద్దేశ్యం మరియు సంబంధాన్ని కనుగొనే స్థలాన్ని కల్పించాయి. మీరు చర్చి కంటే ఎక్కువ నిర్మించడంలో సహాయం చేసారు మీరు దేవుని ఆరాధనా గృహమును నిర్మించడంలో సహాయం చేసారు.

దేవుడు మమ్మల్ని విభిన్నమైన బహుమతులతో ఆశీర్వదించాడు. వాటిని కృతజ్ఞతతో , వినయంతో , దయతో మరియు మిషన్ కోసం పనిచేయు మనస్సుతో ఉపయోగించుకుందాం. అవును, దుఃఖం లేదా వైఫల్య సమయాలు ఉండవచ్చు. కానీ దేవుని ప్రేమ యొక్క బంగారు దారం మనందరినీ కలిపి ఉంచుతుంది. మరియు మనం ఎక్కడికి వెళ్ళినా మనం స్పందించే జీవితాల ద్వారా ఆయన కాంతి ప్రకాశిస్తూనే ఉంటుంది.

2009 మూడవ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు సమర్పణలో కొంత భాగం పసిఫిక్ తృతీయ సువార్తిక కేంద్రం (PTEC) నిర్మించడంలో సహాయపడింది. ఈ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలకై ధన్యవాదాలు, ఇది సోలమన్ దీవులు మరియు వనువాటులోని పిల్లల ఆరోగ్య ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడంలో సహాయపడుతుంది.

మైకా తుయిమాకు, ఆలిస్ రోర్ చెప్పిన సాక్ష్యము